సీఎం రిలీఫ్‌ఫండ్‌ చెక్కుల అందజేత



చెక్కులు పంపిణీ చేస్తున్న వజ్రేష్‌యాదవ్‌

కీసర: ఆపదలో ఉన్న వారిని ఆదుకునేందుకు సీఎం రిలీఫ్‌ఫండ్‌ ఎంతగానో ఉపయోగపడుతుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు కాంగ్రెస్‌పార్టీ మేడ్చల్‌ నియోజకవర్గం ఇన్‌చార్జి తోటకూరి వజ్రేష్‌యాదవ్‌ అన్నారు. బుధవారం కీసర గ్రామానికి చెందిన కర్రెలింగంకు రూ. 60 వేలు, మంజులశ్రీనివాస్‌కు రూ. 29,000, కృష్ణకు రూ. 28,000, సరోజకు రూ. 36,000వేలు, పళని స్వామికి రూ. 28,000 వేల చొప్పున మంజూరైన సీఎం రిలీఫ్‌ఫండ్‌ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో బి–బ్లాక్‌ అధ్యక్షులు మహేష్‌గౌడ్‌, కీసర మండల కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌, గ్రామశాఖ అధ్యక్షులు రవీందర్‌, నాయకులు నల్లమధుసుధన్‌రెడ్డి, సత్తిరెడ్డి, వెంకటేష్‌యాదవ్‌, చర్లపల్లికృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సత్కారం



కీసర: నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఈస్ట్‌ గాంధీనగర్‌ ఆనంద్‌శర్మ నివాసానికి బుధవారం విచ్చేసిన రాజస్థాన్‌ కాంగ్రెస్‌ చూరు పార్లమెంట్‌ సభ్యులు రాహుల్‌ కస్వన్‌ను మున్సిపల్‌ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముప్పుశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్‌ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించారు. స్థానిక మర్వాడి కులస్థులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం



వైద్యశిబిరం పర్యవేక్షిస్తున్న చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య, కౌన్సిలర్‌ రమాదేవి

ఘట్‌కేసర్‌: మున్సిపాలిటీలోని 2వ వార్డులోని కమ్యూనిటీ హాల్‌లో సన్‌షైన్‌ చారిటబుల్‌ ట్రస్ట్‌ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత హోమియోపతి వైద్య శిబిరానికి భారీ స్పందన లభించింది. ముఖ్య అతిథిగా మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య హాజరై శిబిరాన్ని ప్రారంభించారు. స్థానికులకు వైద్య పరీక్షలు చేసి వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌ పర్సన్‌ మాట్లాడుతూ.. ప్రతి నెల మొదటి శనివారం రోజున హోమియోపతి ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తారని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రమాదేవి, వెంకట్‌రెడ్డి, ట్రస్ట్‌ సభ్యులు సుందరరావు, శ్రీకాంత్‌, వీరారెడ్డి, సత్యం, ఆనంద్‌, నాయకులు జంగయ్యయాదవ్‌, నాగరాజ్‌ముదిరాజ్‌, సంజీవరెడ్డి, సాయిచరణ్‌, నర్సింగ్‌రావు, యాదగిరిరావు, ఐలయ్య, రామాచారి, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణ వ్యర్థాల తొలగింపు



ఘట్‌కేసర్‌: మున్సిపాలిటీలో నిర్మిస్తున్న రైల్వే వంతెన నిర్మాణంలో భాగంగా చేపట్టిన రోడ్డు విస్తరణలో కూల్చివేసిన కట్టడాల వ్యర్థాల తొలగింపు బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పావనీజంగయ్య తొలగింపు పనులు పర్యవేక్షించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కూల్చివేతల వ్యర్థాలను యుద్ధ ప్రాతిపదికన తొలగించి ప్రయాణికుల రాకపోకలను అందుబాటులోకి తేవాలన్నారు. కార్యక్రమంలో జంగయ్యయాదవ్‌, ఆంజనేయులుయాదవ్‌, రఫీక్‌, నాగరాజు ముదిరాజ్‌, రహీం, సిరాజ్‌, సాయిచరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

బోడుప్పల్‌: దశల వారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నట్లు బోడుప్పల్‌ మేయర్‌ తోటకూర అజయ్‌యాదవ్‌ అన్నారు. 18వ డివిజన్‌ పరిధిలో బుధవారం పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలిక వసతులైన తాగునీరు, రోడ్లు, అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజీ, పారిశుద్ధ్యం, విద్యుత్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. కార్పొరేటర్‌ పులకండ్ల హేమలతా జంగారెడ్డి, కాలనీవాసులు యాదయ్య, ప్రభు, ప్రభాకర్‌, మోహన్‌ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా క్రిస్మస్‌ సంబరాలు



మేడ్చల్‌లో.. క్రిస్మస్‌ సంబరాల్లో నాయకులు



కేకే కట్‌ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్‌: క్రిస్మస్‌ పండగను మేడ్చల్‌లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మేడ్చల్‌ పట్టణంతో పాటు, గౌడవెల్లి, బాసిరేగడి, జ్ఞానాపూర్‌, అత్వెల్లి, కండ్లకోయ తదితర ప్రాంతాల్లో పండగను ఘనంగా నిర్వహించారు. నేతలు తమ గ్రామాల చర్చిలలో క్రైస్తవులతో కలిసి కేక్‌లు కట్‌ చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు. క్రిస్మస్‌ సందర్భంగా చర్చిలు అందమైన విద్యుత్‌ దీపాల వెలుగుతో జిగేల్‌మన్నాయి. వివిధ పార్టీల నాయకుల చర్చిలలో క్రైస్తవులతో కలిసి కేకులు కట్‌ చేసి పండగను ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్‌ చైర్మన్‌లు, కౌన్సిలర్లు, కాంగ్రెస్‌, బీఆర్‌ఎస్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

ఏసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని మున్సిపాలిటీలోని ఎన్‌ఎఫ్‌సీనగర్‌, ఘట్‌కేసర్‌, కొండాపూర్‌లో క్రిస్మస్‌ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విజయ్‌ ఎలిజబెత్‌, సురేష్‌ బేరిత్‌ ప్రార్థన మందిరంలో యేసు క్రీస్తు కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. ఈ సందర్భంగా ప్రేమహస్తం ఫౌండేషన్‌ ఆధ్వర్యంలో మున్సిపల్‌ కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా రెండో వార్డు కౌన్సిలర్‌ రమాదేవిమహిపాల్‌గౌడ్‌ హాజరై కార్మికులకు దుస్తులు అందజేశారు. నూతన దుస్తులను ధరించి కేకులు కట్‌చేసి క్రిస్మస్‌ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో క్రైస్తవులు పాల్గొన్నారు.



ఎన్‌ఎఫ్‌సీనగర్‌లో.. కార్మికులకు దుస్తులు అందజేస్తున్న కౌన్సిలర్‌ రమాదేవి

క్రిస్మస్‌ వేడుకల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి

కీసర: మేడ్చల్‌ నియోజవకర్గంలోని దమ్మాయిగూడ మున్సిపల్‌ పరిధిలో పాస్టర్‌ దయాకర్‌ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్‌ వేడుకల్లో మేడ్చల్‌ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ప్రత్యేక ప్రార్థనలు చేసి క్రిస్టియన్‌ సోదరా సోదరీమనులకు క్రిస్మస్‌ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్‌ కట్‌చేసి పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో దమ్మాయిగూడ, నాగారం మున్సిపల్‌ చైర్మన్లు వసుపతి ప్రణితాగౌడ్‌, కౌకుట్ల చంద్రారెడ్డి, వైస్‌ చైర్మన్‌ బండారి మల్లేష్‌యాదవ్‌, నేతలు శ్రీకాంత్‌గౌడ్‌, కౌకుట్ల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి

కీసర: మేడ్చల్‌ నియోజకవర్గంలోని మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని, మేడ్చల్‌ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. బుధవారం మున్సిపల్‌ పరిధిలోని 12వ వార్డులో సుమారు 10 లక్షల నిధులతో నిర్మించిన కమ్యూనిటీహాల్‌ ప్రారంభోత్సవంతోపాటు, 12వ వార్డులో సుమారు 18 లక్షల నిధులతో చేపట్టనున్న సీసీరోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూరి వజ్రేష్‌యాదవ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మున్సిపాలిటీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గత కొన్నేళ్లుగా పెద్ద ఎత్తున నిధులను వెచ్చించడం జరిగిందన్నారు. టీపీసీసీ ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్‌యాదవ్‌ మాట్లాడుతూ.. కాంగ్రెస్‌ ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి మేడ్చల్‌ నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద పీట వేశారన్నారు. జవహర్‌నగర్‌ సమీపంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో విద్యార్థుల కోసం ఇంటిగ్రేటెడ్‌ స్కూల్‌ను నిర్మించనున్నట్లు తెలిపారు. దమ్మాయిగూడ మున్సిపల్‌ సమీపంలో ఉన్న డంపింగ్‌ యార్డు సమస్యను పరిష్కరించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు. మేడ్చల్‌ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి ముందుకొచ్చి ప్రతి మున్సిపాలిటీలో దవాఖానాలు, పేద విద్యార్థుల కోసం స్కూళ్లను నిర్మించి ఇక్కడి ప్రజలకు మేలు చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ ప్రణితాగౌడ్‌, వైస్‌ చైర్మన్‌ మాదిరెడ్డి నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు సరితావెంకటేష్‌, అనురాధయాదగిరిగౌడ్‌, మున్సిపల్‌ కాంగ్రెస్‌ కమిటీ అధ్యక్షులు ముప్పరామారావు, మహిళా అధ్యక్షులు శోభారాణి, సీనియర్‌ నేతలు సంజీవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, యూత్‌ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



దమ్మాయిగూడలో శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి తదితరులు



ఏళ్ల తరబడి నిరీక్షణకు తెర

- అర్హులైన పేదలకు కొత్త రేషన్‌ కార్డులు
- సంక్రాంతి నుంచి కొత్త దరఖాస్తుల స్వీకరణ
- ప్రజాపాలన దరఖాస్తులతో పాటు కొత్త దరఖాస్తులు
- నగర శివారులో అందినవి 3.89 లక్షలు



సాక్షి, సిటీబ్యూరో: పేద ప్రజల ఆహార భద్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్‌కార్డుల ద్వారా రాయితీపై బియ్యం, ఇతర వస్తువులు అందిస్తున్నాయి. గత ప్రభుత్వం రేషన్‌కార్డుల జారీపై దృష్టి సారించకపోవడంతో దరఖాస్తుదారులు ఏళ్ల తరబడి నిరీక్షిస్తున్నారు.

రేషన్‌కార్డులు ప్రామాణికం

ఉచిత బియ్యంతో పాటు ప్రభుత్వ పథకాలకు రేషన్‌ కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో పేద, మధ్యతరగతి ప్రజలు రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసి, ఏళ్లుగా ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి నుంచి కొత్త రేషన్‌కార్డులను జారీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంతో వాటి కోసం.. దరఖాస్తు చేసుకున్న వారిలో ఆశలు చిగురిస్తున్నాయి.

ఆరేళ్లుగా కార్డుల జారీ నిలిపివేత

నగర శివార్లలో ఆరేళ్లుగా పౌరసరఫరాల శాఖ అధికారులు రేషన్‌ కార్డుల జారీ ప్రక్రియను నిలిపివేశారు. రేషన్‌ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారు వేలల్లో ఉన్నారు. కార్డుల్లో మార్పు చేర్పులకు దరఖాస్తు చేసుకున్న వారు కూడా అధిక సంఖ్యలో ఉన్నారు. 2018లో కేవలం ఒకసారి మాత్రమే కొన్ని కార్డులను జారీచేసి పలు కారణాలతో నిలిపివేశారు. పదేళ్లుగా కొత్తగా పెళ్లిళ్లు చేసుకున్న వారు, కార్డుల్లో పిల్లల పేర్లు నమోదు చేయాల్సిన వారంతా మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.

లబ్ధిదారుల్లో అయోమయం

రేషన్‌ కార్డుల జారీ కాకపోవడంతో రేషన్‌కార్డుతో పాటు వచ్చే ఆరోగ్యశ్రీ సేవలను పొందలేకపోతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్‌ కార్డులను ముడిపెట్టడంతో కార్డులు లేని వారిలో అయోమయం నెలకొంది. ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఇతర ప్రభుత్వ పథకాలకు రేషన్‌కార్డులను ప్రామాణికంగా తీసుకోవడంతో కార్డులు లేని వారు ఇబ్బందులు పడుతున్నారు.

ప్రభుత్వ ప్రకటనతో హర్షం

- కొత్తగా వివాహాలు చేసుకున్న వారికి అర్హత ఉన్నా.. రేషన్‌కార్డులు లేకపోవడంతో ఆహార భద్రతా పథకంతో పాటు పలు పథకాలకు దూరమవుతున్నారు. తాజాగా ప్రభుత్వ ప్రకటనతో దరఖాస్తుదారుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.
- మేడ్చల్‌–మల్కాజిగిరి, రంగారెడ్డి జిల్లాల్లో ప్రస్తుతం 10,82,348 రేషన్‌ కార్డులు ఉండగా, 35,40,883 మంది లబ్ధిదారులుగా ఉన్నారు. ఇందులో మేడ్చల్‌–మల్కాజిగిరి జిల్లాలో 5,32,938 రేషన్‌కార్డులు ఉండగా.. 17,18,351 మంది లబ్ధిదారులు ఉన్నారు. ఏళ్లుగా రేషన్‌ కార్డులు అందకపోవడంతో కొంతమంది అర్హులు ప్రభుత్వ పథకాలకు దూరం కావాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రజాపాలనలో..

ప్రజాపాలన కార్యక్రమంలో రేషన్‌ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరించింది. నగర శివారు 3.89 లక్షల దరఖాస్తులు పౌరసరఫరాలశాఖ అధికారులకు చేరాయి. తాజాగా సంక్రాంతి నుంచి కొత్త కార్డులను జారీ చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడంతో మరోసారి స్వీకరించే అవకాశాలున్నాయి. ఈ ప్రక్రియ కోసం అవసరమైన మార్గదర్శకాలు జనవరి మొదటి వారానికి కొలిక్కి రానున్నాయి.

ఆదేశాలు రాగానే..

ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే కొత్తరేషన్‌ కార్డుల జారీకి అనుగుణంగా చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాల శాఖ అధికార వర్గాలు ప్రకటించాయి. ప్రభుత్వ నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని అధికారులు చెబుతున్నారు.

విజేతలకు బహుమతుల అందజేత

ఘట్‌కేసర్‌: ఎదులాబాద్‌లో నిర్వహించిన క్రికెట్‌ టోర్నీ బుధవారం ముగిసింది. ముఖ్య అతిథిగా మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్‌ హాజరై విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల మాట్లాడుతూ.. మాజీ ప్రధాని వాజ్‌పేయి జన్మదినం, ఎదులాబాద్‌కు చెందిన రామోజీ పుట్టిన రోజు ఒకే రోజు కావడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదర్శన్‌రెడ్డి, మహేష్‌, నర్సింహా, శ్రీరాములు, ఆంజనేయులుగౌడ్‌, రఘు, శ్రీరామ్‌, క్రీడాకారులు పాల్గొన్నారు.



బహుమతులు అందజేస్తున్న ఎంపీ ఈటల

ఇందిరమ్మ ఇళ్ల సర్వే పరిశీలన

బోడుప్పల్‌: నగర పాలక సంస్థ పరిధిలో జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను బుధవారం బోడుప్పల్‌ కమిషనర్‌ రామలింగం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి అవకతవకలనకు తావు లేకుండా సర్వే నిర్వహించాలన్నారు. సర్వే పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్‌రెడ్డి, కోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



ఘనంగా వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



కీసరలో.. వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



మేడ్చల్‌లో.. నివాళులర్పిస్తున్న బీజేపీ నేతలు

కీసర: భారతరత్న మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్లేష్‌గౌడ్‌, భోగారం మాజీ ఎంపీటీసీ సభ్యులు సింగిరెడ్డి వెంకట్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్‌ శ్రీనివాసరావు, జిల్లా అధికార ప్రతినిధి రాగుల అశోక్‌ముదిరాజ్‌, నాగేష్‌, ఐలయ్యయాదవ్‌, సత్యనారాయణ, విజయ్‌, వివిధ గ్రామాల బూత్‌ అధ్యక్షులు మురళి, వేణు, శ్రీనివాస్‌యాదవ్‌ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో..

పట్టణంలోని అంబేడ్కర్‌ చౌరస్తాలో బీజేపీ మున్సిపల్‌ అధ్యక్షుడు హనుమాన్‌ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్‌ ప్రధాన కార్యదర్శి రామతీర్థ, ఉపాధ్యక్షుడు నరేష్‌ముదిరాజ్‌, రవిశంకర్‌, శశికాంత్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్‌, మధుగౌడ్‌, ప్రవీణ్‌ముదిరాజ్‌, శ్రీనివాస్‌గుప్తా, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

మేడ్చల్‌లో...

మాజీ ప్రధాని అటల్‌ బిహారీ వాజ్‌పేయి శత జయంతిని మేడ్చల్‌, గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలలో బీజేపీ నాయకులు బుధవారం ఘనంగా నిర్వహించారు. మేడ్చల్‌లో, గండ్లపోచంపల్లిలో వాజ్‌పేయి విగ్రహానికి పలువురు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల, మున్సిపాలిటీల బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

కీసరలో..

భారతరత్న మాజీ ప్రధాని వాజ్‌పేయి శతజయంతి వేడుకలను నాగారం మున్సిపాలిటీలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్‌ చైర్మన్‌ కౌకుట్ల చంద్రారెడ్డి, బీజేపీ అధ్యక్షులు వేణుగోపాల్‌, యువమోర్చ నాయకులు శ్యాంసుందర్‌శర్మ, రవీందర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, బాల్‌రాజ్‌ తదితరులు పాల్గొన్నారు.



నాగారం మున్సిపాలిటీలో.. వాజ్‌పేయి శత జయంతి వేడుకలు



గుండ్లపోచంపల్లిలో..



ఘట్‌కేసర్‌లో.. వాజ్‌పేయి జయంతి వేడుకల్లో సుదర్శన్‌రెడ్డి, హనుమాన్‌, బీజేపీ నాయకులు

సేంద్రియ వ్యవసాయ క్షేత్రం పరిశీలన

ఘట్‌కేసర్‌: మున్సిపాలిటీ అంకుషాపూర్‌లోని పిట్టల ఆర్గానిక్‌ ఫామ్‌ను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మాజీ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి, రైతు సమన్వయ సహకార సంఘం జిల్లా అధ్యక్షుడు సంజీవరెడ్డి, రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాత పద్ధతులను అవలంభిస్తూ ఆధునాతన విధానాలతో తక్కువ విస్తీర్ణంలో ఎక్కువ ఉత్పత్తిని సాధించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఆర్గానిక్‌ క్షేత్రం నిర్వాహకులు శ్రీశైలం, కృష్ణవేణి, జిల్లాలోని రైతులు పాల్గొన్నారు.



ఆర్గానిక్‌ వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలిస్తున్న సుదర్శన్‌రెడ్డి, రైతులు